మహా సిటీ

# నమస్తే NRI.నెట్

World Digital News Portal For NRI Telugus

HAPPY PONGAL

జనవరి, 2022 సంపుటి 11, సంచిక 8

www.namastenri.net




## అలరించిన ఆటా వేడుకలు...

3వ పేజీలో...



విదేశీ ప్రయాణికులకు కొత్త మార్గదర్శకాలు 4వ పేజీలో...




ఒమిక్రాన్‌తో వాయిదా 12వ పేజీలో...

10 రోజుల పాటు వేంకటేశుడి వైకుంఠ ద్వార దర్శనం 7వ పేజీలో...



రిలీజ్‌కు రెడీ 12వ పేజీలో...


NCC WISHES A PROMISING BRIGHTER & HEALTHY NEW YEAR
HAPPY 2022 NEW YEAR
Toll-Free: 767-100-4000
NCC Urban
6 Blocks are Handed Over
Few Flats are available in Block-7 to 12
NCC URBAN ONE
@ NARSINGI CIRCLE
Integrated township with gated community residential and commercial at the most happening place Narsingi Circle
RERA No: P02400000379 For Blocks - 6, 8 & 12
3 & 4 BHK Luxury Units
All Premium Facilities
Excellent Lobbies Wide Corridors
Spacious Floor Plans
Lush Greens
Clubhouse with Amenities
Premium Blocks - 9 & 10 with 3380sft units
One Address. Many Destinations.
Premium Confominiums of
4 BHK Simplex & 5 BHK Duplex
NCC Urban Gardenia
@ GACHIBOWLI
ONLY FEW UNITS AVAILABLE
Contact: 99498 33255, 80083 00381, 91001 77728
70329 97961, 91001 77701
saleshyd@nccurban.com
www.nccurban.com
Hyderabad | Bengaluru | Chennai | Guntur | Kochi | Ranchi

# అలరించిన ఆటా వేడుకలు...శోభారాజుకు జీవితసాఫల్య అవార్డు

ఆటా వేడుకలు, సేవా కార్యక్రమాలు తెలుగు రాష్ట్రాల్లో అందరినీ మైమరింపించేలా సాగాయి. ఈ వేడుకల్లో పలువురు ప్రముఖులను ఆటా సన్మానించింది. ప్రముఖ గాయని శ్రీమతి శోభారాజును జీవన సాఫల్య పురస్కారంతో సత్కరించింది. సీనియర్ జర్నలిస్టు దేవులపల్లి అమర్, కవి యాకూబ్, మానవతావాది సాయిపద్మ, సామాజిక సేవకుడు వేణుగోపాల్ రెడ్డి, వ్యాపారవేత్త మల్లారెడ్డి, ఇంజనీరింగ్ టెక్నాలజీ రంగంలో సుధీర్ రెడ్డి, సమాజ సేవకురాలను విశిష్ట పురస్కారాలతో సత్కరించింది. కేంద్ర పర్యాటక, సంస్కృతి, అభివృద్ధి శాఖ మంత్రి కిషన్ రెడ్డి, మల్కాజ్‌గిరి పార్లమెంట్ సభ్యులు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి, తెలంగాణ రోడ్డు భవనాలు శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి, స్టేట్ కల్చరల్ కౌన్సిల్ చైర్మన్, ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, మాజీ మంత్రి చిన్నారెడ్డి, సినీ నటులు సుమన్, భానుచందర్, మాజీ ఎంపీ జితేందర్ రెడ్డి పాల్గొన్నారు. ముఖ్య అతిథులుగా హాజరైయ్యి తెలుగు సంస్కృతి సంప్రదాయాలు ఉట్టి పడేలా నిర్వహించిన అనేక సాంస్కృతిక కార్యక్రమాలు అహుతులను అలరించాయి. కన్నుల పండువగా జరిగిన ఈ ఆటా వేడుకలు ఆటా సామాజిక మాధ్యమాల్లో ప్రసారం అయిన ఈ వేడుకలను అమెరికాలో ఉన్న ఆటా సభ్యులు, అమెరికాలో ఉన్న తెలుగు వారందరు విక్షించారు.

అమెరికా తెలుగు సంఘం ప్రతి రెండు సంవత్సరాలకొకసారి నిర్వహించే ఆటా మహాసంబరాలు అమెరికాదేశంలో పెద్దఎత్తున ఆటా సంస్థ జరుపుతుంది. మాతృ భూమి నుండి వివిధ రంగాలకు సంబందించిన ఎంతో మంది దిగ్గజాలను అతిథులుగా ఆహ్వానిస్తుంది. కన్న తల్లి సేవ గొప్పది.. మాతృ భూమికి ఎంతో సేవా చేసిన ఋణం తీర్చు కోలేము అంటూ అందుకుగాను, ఆటా మహా సంబరాలను జరిపే ముందే డిసెంబర్ మాసంలో గత ఇరవై సంవత్సరాల నుండి రెండు సంవత్సరాలకు ఒక్కసారి రెండు తెలుగు రాష్ట్రాల్లో గ్రామాలకు, పట్టణాలకు ఆటా సంస్థ కార్యవర్గం వచ్చి సేవా కార్యక్రమాలు స్థానికంగా చేస్తోంది. మంత్రులను, ఇక్కడి పాలకులను వివిధ రంగాలకు చెందిన ప్రముఖులను కలవడం, సంస్థ చేసే సేవా కార్యక్రమాలకు, సాంస్కృతిక కార్యక్రమాలకు అతిథులుగా స్వాగతించి, భాగస్వామ్యులను చేయడం సంస్థకు ఎంతో గర్వాన్ని, గౌరవాన్ని, సంతోషాన్ని కలుగచేస్తుంది.

అందులో భాగంగా ఈసారి మధు బొమ్మి నేని ఆటా ప్రెసిడెంట్ ఎలెక్ట్, ఆటావేడుకలు మరియు ఆటా సేవ డేస్ చైర్ గా బాధ్యత తీసుకున్నారు. అధ్యక్షులు భువనేశ్ బూజల, ఆటా పాలకమండలి సభ్యులు, ఆటా వేడుకలు మరియు ఆటా సేవా డేస్ కో చైర్స్ శరత్ వేముల, అనిల్ బొద్దిరెడ్డి, మరికొందరు పాలకమండలి సభ్యులు, కార్యవర్గ బృందం తెలుగు రాష్ట్రాలకు వచ్చి ఎంతో బాధ్యతతో పనులు నిర్వహిస్తూ, పెద్దమొత్తంలో దాతలుగా పాటు తెలుగు రాష్ట్రాల్లో మరికొంత మంది దాతలతో ముందుకు వచ్చి ఈ కార్యక్రమాలకు సహాయపడుతున్నారు. ముఖ్యఅతిథులు, అర్గనైజర్లు మరియు స్పాన్సర్లతో కలిసి 18 రోజుల్లో తెలుగు రాష్ట్రాల్లో 17 నగరాల్లో 21 సేవా కార్యక్రమాలు నిర్వహించారు. సేవా కార్యక్రమంలో భాగంగా హేల్త్ క్యాంప్ లో భాగంగా క్యాన్సర్ స్క్రీనింగ్, దంతం, నేత్రం, ఆరోగ్య పరిక్షలు నిర్వహించారు. స్కూల్ ప్రోగ్రామ్ లో ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, ఫర్నిషింగ్, బుక్స్, క్రీడా వస్తువులు, స్కూల్ స్పోర్ట్స్ డ్రస్, వాటర్ ఫిల్టర్ సిస్టమ్, డిజిటల్ క్లాస్ రూమ్ ఏర్పాటు చేశారు. వచ్చే సంవత్సరం జులై 1, 2022 నుండి జులై 3, 2022 వరకు అమెరికా రాజధాని అయినా వాషింగ్టన్ డిసి వాల్టర్ ఇ కన్వేషన్ సెంటర్ లో అధ్యక్షులు భువనేశ్ బూజల సారథ్యములో పాలకమండలి మరియు కార్యవర్గ బృందం అంతా కలిసి నిర్వహించే 17వ ఆటా మహాసభలు మరియు యువ సమ్మేళనం జరిపే ముందు మాతృదేశములో ఆటా సేవ డేస్ కార్యక్రమాలు విజయవంతంగా పూర్తి చేశారు.









కేంద్రం మంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ, మన తెలుగు వాళ్ళు ఎక్కడికి వెళ్ళినా మాతృ దేశానికి సేవలు చేస్తున్నారు. ఆటా సంస్థ సేవా కార్యక్రమాలు అభినందనీయం ఆయన తెలిపారు. ఎక్కడ ఎంత ఏం సంపాదించినా చివరకు మిగిలేది చేసే సేవా కార్యక్రమాలు మాత్రమే. ప్రజలకు సేవ చేయాల్సిన కార్యక్రమాలు ప్రతి ఒక్కరు చేయాలి. ఆటా చేస్తున్న కార్యక్రమాలు అభినందనీయం. తెలుగు రాష్ట్రాల నుంచి అమెరికా వెళ్లిన వారు తమ మాతృభూమిని విస్మరించవద్దని, అనేకమంది తాము పుట్టిన గ్రామాలను అభివృద్ధి చేస్తున్నారని కొనియాడారు. ఎంపీ రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, అమెరికా వంటి దేశంలో రాజకీయాలలో కూడా తెలుగు వారి ప్రాముఖ్యతను పెంచాలని అంటూ, ఈ దిశగా అమెరికాలోని తెలుగువాళ్ళు, తెలుగు సంఘాలు కృషి చేయాలని అన్నారు. అమెరికాలో మన తెలుగు కమ్యూనిటీకి అటా చేస్తున్న సేవలు అభినందనీయం అంటూ, అమెరికాలో ఉన్నా తెలుగు రాష్ట్రాలలో తమ సొంతఊర్ల అభివృద్ధికి పాటుపడటం సంతోషం అని అంటూ, ఆటాను ఆయన అభినందించారు. తెలంగాణ రాష్ట్ర మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ, తెలంగాణ అభివృద్ధిలో ఎన్నారైల పాత్ర ఎంతో




అభినందనీయమన్నారు. తెలంగాణ వచ్చిన తర్వాత విద్యుత్తులో అభివృద్ధి సాధించాం, వివిధ రంగాలలో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే మొదటి స్థానంలో ఉందని చెప్పారు. ఆటా నాయకులు తెలంగాణ అభివృద్ధిలో పాలుపంచుకోవాలని కోరారు.

**ఏలూరులో...**

అమెరికా తెలుగు సంఘం (ఆటా), హిందూయువజన సంఘం (వై.ఎమ్.హెచ్.ఎ), తంజావూర్ దక్షిణ ప్రాంత సాంస్కృతిక మండలి సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన 'ఆటా సాంస్కృతిక కళా వైభవం' అందరినీ ఆకట్టుకుంది. సంగీత నృత్య ప్రదర్శనల్లో సిరిమువ్వల సవ్వడి, తప్పెట గుళ్ళు, కోలాటం ప్రదర్శనలతో ఏలూరు వైఎంహెచ్ఎ ప్రాంగణం హోరెత్తింది. సాహిత్య అకాడమి చైర్మన్ పిల్లంగోళ్ళ శ్రీలక్ష్మి జ్యోతి ప్రజ్వలన చేసి కళావైభవాన్ని ప్రారంభించారు. మొదట నాగస్వరంతో కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. దప్పు నృత్యం, కోలాటం, పగటి వేషాలు, జానపద నృత్యాలు, కర్ణాటక సంగీత కచేరి, ఏకపాత్రాభినయం, కూచిపూడి నాట్యాలు చూపరులను మంత్రముగ్ధులను చేశాయి. కూచిపూడి మోహిని అట్టం ప్రేక్షకులను మైమరిపించింది.

**ఎడ్యుకేషన్ సెమినార్...**

డిసెంబర్ 18వ తేదీన హైదరాబాద్‌లోని అబిడ్స్‌లో ఉన్న మెథడిస్ట్ ఇంజనీరింగ్ కాలేజీలో ఆటా ఎడ్యుకేషన్ సెమినార్ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రొఫెసర్ ఆర్. లింబాద్రి, ప్రొఫెసర్ వెంకటరమణ, ప్రొఫెసర్ రాజశేఖర్ రెడ్డి వంగపాటి తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆటా వేడుకల చైర్, ప్రెసిడెంట్ ఎలక్ట్ మధు బొమ్మినేని మాట్లాడుతూ, అమెరికాలో ఉన్న విద్యావకాశాలు ఇతర విషయాలను తెలియజేశారు.




# విదేశీ ప్రయాణికులకు కొత్త మార్గదర్శకాలు




కరోనా కేసులు ఉధృతరూపం దాలుస్తూ ఉండడంతో కేంద్ర ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలకు నడుం బిగించింది. విదేశాల నుంచి వచ్చే ప్రయాణికులకు సంబంధించి ఇప్పటివరకు అమల్లో ఉన్న మార్గదర్శకాలను సవరించింది. కరోనా కేసులు ప్రమాదకరస్థాయిలో ఉన్న ఎట్ రిస్క్ దేశాలతో పాటు ఇతర దేశాల నుంచి భారత్‌కు వచ్చే ప్రయాణికులందరూ వారం పాటు తప్పనిసరిగా హోం క్వారంటైన్‌లో ఉండాలంటూ సవరించిన మార్గదర్శకాలను విడుదల చేసింది. జనవరి 11 నుంచి కొత్త నిబంధనలు అమల్లోకి వస్తాయని, తదుపరి ఆదేశాలు అందేవరకు అమల్లో ఉంటాయని స్పష్టం చేసింది. ఇటలీ నుంచి అమృత్‌సర్‌కి వచ్చిన ఎయిరిండియా విమానంలో 125 మందికి కరోనా పాజిటివ్‌గా తేలడంతో ఈ నిబంధన విధించింది. ఒమిక్రాన్ కేసులు ప్రమాదకరంగా విజృంభిస్తున్న ఎట్‌రిస్క్ దేశాల జాబితాలో మరికొన్నింటిని చేర్చింది. యూకే సహా అన్ని యూరప్ దేశాలు, దక్షిణాఫ్రికా, బ్రెజిల్, బోట్స్‌వానా, చైనా, ఘనా, మారిషస్ న్యూజిలాండ్, జింబాబ్వే, టాంజానియా, హాంకాంగ్, ఇజ్రాయెల్, కాంగో, ఇథియోపియా, కజకిస్తాన్, కెన్యా, నైజీరియా, ట్యునీషియా, జాంబియాను ఈ జాబితాలో చేర్చింది.

# ఐదురాష్ట్రాల్లో ఎన్నికలకు నగారా...బిజెపికి బలపరీక్ష

ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్, పంజాబ్, గోవా, మణిపూర్ రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలకు నగారా మోగింది. మొత్తం ఏడు దశల్లో ఎన్నికలు జరుగనున్నాయి. ఉత్తరప్రదేశ్‌లో మొత్తం ఏడు దశల్లోనూ (ఫిబ్రవరి 10, ఫిబ్రవరి 14, ఫిబ్రవరి 20, ఫిబ్రవరి 23, ఫిబ్రవరి 27, మార్చి 3, మార్చి 7) పోలింగ్ జరుగ నుండగా.. ఉత్తరాఖండ్, గోవా, పంజాబ్‌లో రెండో దశలో ఒకేరోజు (ఫిబ్రవరి 14న) పోలింగ్ ముగియనుంది. ఇక మణిపూర్‌లో ఐదు, ఆరో దశల్లో అంటే మొత్తం రెండు దశల్లో (ఫిబ్రవరి 27న, మార్చి 3న) పోలింగ్ జరుగనుంది. ఫిబ్రవరి 10 నుంచి మార్చి 7 మధ్య ఈ ఏడు దశల పోలింగ్ ప్రక్రియ ముగియనుంది. మార్చి 10న ఈ ఎన్నికల ఫలితాలు వెలువడనున్నాయి. ఇక మొదటి దశ ఎన్నికల కోసం ఈ నెల 14న నోటిఫికేషన్ రానుంది. నామినేషన్‌లకు తుది గడువు జనవరి 21. జనవరి 24న నామినేషన్‌ల స్క్రూటినీ నిర్వహిస్తారు. జనవరి 27 వరకు నామినేషన్‌ల ఉపసంహరణ గడువు. ఇక రెండో దశ పోలింగ్ కోసం జనవరి 21న నోటిఫికేషన్ వెలువడనుంది. నామినేషన్‌ల దాఖలుకు తుది గడువు జనవరి 28. జనవరి 29న నామినేషన్‌ల స్క్రూటినీ నిర్వహిస్తారు. జనవరి 31 వరకు నామినేషన్‌లను ఉపసంహరించుకునే అవకాశం.

ఐదు రాష్ట్రాల ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన తరువాత కరోనా వ్యాపిస్తోన్న నేపథ్యంలో పలు ఆంక్షలు విధిస్తున్నట్లు ఎన్నికల సంఘం కమిషనర్ సుశీల్ చంద్ర ప్రకటించారు. జనవరి 15వ తారీఖు వరకు ఇలాంటి పొలిటికల్ ర్యాలీలు, రోడ్డు షోలు, పాదయాత్రలు, సైకిల్ ర్యాలీలకు అనుమతి లేదని ఆయన స్పష్టం చేశారు. నామినేషన్ వేసేందుకు కూడా యాత్రగా వెళ్లవద్దని ఆదేశించారు. జనవరి 15వ తేదీ తర్వాత అప్పటి పరిస్థితులను బట్టి తదుపరి నిర్ణయం ప్రకటిస్తామని ఆయన వివరించారు. డోర్ టు డోర్ క్యాంపెయిన్ కోసం ఐదుగురు కంటే ఎక్కువ మంది వెళ్ళకూడదని చెప్పారు. ఈ రూల్స్ ఎవరైనా అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఉత్తర ప్రదేశ్ 403, మణిపూర్ 70 , గోవా 60, పంజాబ్ 117, ఉత్తరాంఖడ్ 40 అసెంబ్లీ స్థానాలకు ఎన్నికలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.




# బిజెపికి ఓటమి తప్పదు – సిపిఐ



కేంద్రంలోని భారతీయ జనతాపార్టీకి త్వరలో జరగబోయే ఐదు రాష్ట్రాల ఎన్నికల్లో ఓటమి తప్పదని సీపీఐ ప్రధాన కార్యదర్శి డి.రాజా అన్నారు. ఈ ఓటమి ప్రభావం వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో మోదీ ప్రభుత్వ పతనానికి నాంది పలుకుతుందని పేర్కొన్నారు. ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్, పంజాబ్, మణిపూర్, గోవా రాష్ట్రాల ఎన్నికల్లో బీజేపీ కచ్చితంగా ఓడిపోయేలా చేసేందుకు అందరూ కలిసిరావాలని కోరారు. దేశంలో ప్రజాస్వామ్యం, రాజ్యాంగం, పార్లమెంటరీ వ్యవస్థల పరిరక్షణకు ప్రజాస్వామ్య, లౌకిక శక్తులు ఏకమై బిజెపి ఓటమికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. హైదరాబాద్‌లోని మఖ్దూంభవన్‌లో పార్టీ నేతలు చాడ వెంకట్‌రెడ్డి, అజీజ్ పాషా, బాలనర్సింహాతో కలసి రాజా మీడియాతో మాట్లాడారు.బీజేపీ అధికారంలో కొనసాగితే వామపక్ష పార్టీలకే కాకుండా, రాజకీయ వ్యవస్థకే ముప్పు ఏర్పడి ఫాసిజానికి దారితీస్తుందని హెచ్చరించారు. ఇలాంటి సంక్లిష్ట, సంక్షోభ పరిస్థితుల్లో బీజేపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా సెక్యులర్ పార్టీలు, వివిధ విపక్ష, ప్రాంతీయపార్టీలు చేతులు కలపాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. రాజ్యాంగం, సమాఖ్య స్ఫూర్తికి భిన్నంగా రాష్ట్రాల అధికారాలను కేంద్రం గుంజుకుంటోందని, బీజేపీని ఓడించకపోతే ఫెడరల్ వ్యవస్థకే ముప్పు అని పేర్కొన్నారు. బ్యాంక్ ఉద్యోగులు, కార్మికులు, పేదలు, వివిధ వర్గాల ఆందోళనలతో బీజేపీ ప్రభుత్వం, ఆరెస్సెస్ వ్యతిరేక పోరాట సంవత్సరంగా 2022 నిలవబోతోందన్నారు.



నమస్తే NRI

RNI APTEL/2010/34498

Voume:11 JANUARY: 2022 Issue: 8

Chief Editor, Printer, Publisher
**Kalidevi Subba Rayudu**
mahacityeditor@gmail.com

Executive Editor
Tammineni Mallikarjun

Manager advertising
Krishna

Production
**Gokul Grapixs**
gokulgrapixs@gmail.com

**MAHA CITY**
D.No.22. Flat 101,
Madhuranagar, Ameerpet
Hyderabad-38

Printer
**Karshak Art Printers**
Vidya Nagar, Hyderabad-44




**నానక్‌రామ్‌గూడలోని ఫోనిక్స్ వీకే టవర్స్‌లో ఏర్పాటు చేసిన ఇంటర్నేషనల్ ఆర్బిట్రేషన్ అండ్ మీడియేషన్ సెంటర్ (ఐఏఎంసీ)ను సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ శ్రీ ఎన్వీ రమణ, సీఎం శ్రీ కె. చంద్రశేఖర్ రావు కలిసి ప్రారంభించారు.**

# ఇ-పాలనకు తెలంగాణ పెద్దపీట - కేటీఆర్




తెలంగాణ రాష్ట్రం ఇ- పాలనలో అగ్రస్థానంలో ఉందని రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి కే. తారకరామారావు అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలోని ప్రభుత్వం డిజిటల్ గవర్నెన్స్‌కు పెద్దపీట వేస్తోందని తెలిపారు. రాష్ట్ర ఆవిర్భావ సమయంలో రూ.57 వేల కోట్లుగా ఉన్న రాష్ట్ర ఐటీ ఎగుమతులు ఏడున్నరేళ్లలో రూ.1.47 లక్షల కోట్లకు చేరాయని.. ఈ రంగంలో రాష్ట్రానికి మరింత ప్రోత్సాహం ఇవ్వాల్సిన అవసరం ఉందని అంటూ 'ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ఇన్వెస్ట్‌మెంట్ రీజియన్ (ఐటీఐఆర్)' విధానాన్ని పునః సమీక్షించాలని.. హైదరాబాద్‌లో ఐటీఐఆర్ ఏర్పాటు చేయాలని కేంద్ర శాస్త్ర, సాంకేతిక శాఖ మంత్రి జితేందర్ సింగ్‌కు విజ్ఞప్తి చేశారు.

హైదరాబాద్ హెచ్ఐసీసీలో కేటీఆర్ అధ్యక్షతన "ఇ-గవర్నెన్స్ -2022" జాతీయ సదస్సు ఇండియాస్ టెకేడ్ డిజిటల్ గవర్నెన్స్ ను ఇటీవల నిర్వహించారు. కేంద్ర శాస్త్ర, సాంకేతిక శాఖ మంత్రి జితేందర్ సింగ్ ఈ సెమినార్‌ను ప్రారంభించారు. మంత్రి కేటీఆర్ అధ్యక్షోపన్యాసం చేస్తు తెలంగాణలో ఆవిష్కరణలకు ప్రాధాన్యత ఇస్తున్నామని పునరుద్ఘాటించారు. రాష్ట్రంలో శరవేగంగా ఐటీ అభివృద్ధి చెందుతోందని తెలిపారు. ఎగుమతుల్లో తెలంగాణ అగ్రస్థానంలో ఉందని చెప్పారు. హైదరాబాద్‌కు ఐటీఐఆర్ ప్రాజెక్టు ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. పలు రాష్ట్రాలతో కలిసి తమ పరిశోధనల ఫలాలను పంచుకునేందుకు తెలంగాణ సిద్ధంగా ఉందన్నారు. డిజిటల్ లావాదేవీల కోసం తెలంగాణ టీ-వ్యాలెట్ తీసుకొచ్చింది. టీ యాప్ ఫోలియో ద్వారా రోజుకు 270 సేవలందిస్తున్నామని మంత్రి కేటీఆర్ వివరించారు. ఈ-గవర్నెన్స్‌తో పాటు ఎం-గవర్నెన్స్ (మొబైల్ గవర్నెన్స్)కు రాష్ట్ర ప్రభుత్వంఅధిక ప్రాధాన్యం ఇస్తోందన్నారు. ఎమర్జింగ్ టెక్నాలజీలను పలు ప్రభుత్వ శాఖల పనితీరులో భాగం చేసి సమస్యలు, సవాళ్లకు చెక్ పెట్టామన్నారు. స్మార్ట్ ఫోన్ ద్వారా సిటిజెన్ సర్వీసులను అందజేస్తున్నామని వివరించారు. ఫెస్ట్ యాప్ ద్వారా 17 సేవలను రవాణాశాఖ ద్వారా అందిస్తున్నామని తెలిపారు. రియ ల్‌టైమ్ డిజిటల్ అథెంటికేషన్ ఆఫ్ ఐడెం టిటీ (ఆర్‌టీడీఏఐ) ద్వారా ఎమ్ గవర్నెన్స్ సులువుగా మారిందన్నారు. 'తెలంగాణ ఏర్పడిన తర్వాత మీ-సేవను రీ ఇంజ నీరింగ్ చేశాం. మీ-సేవ 2.0 ప్రవేశ పెట్టాం. తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేకంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ప్రాజెక్టుల కోసం టీ ఎయి మ్‌ను ప్రారంభించింది. ఇందులో భాగంగా వ్యవసాయంలో ఏఐ ఆధారిత పెస్ట్ మేనేజ్‌మెంట్, నేషనల్ ఈ-గవర్నెన్స్ ప్లాన్ ఫర్ అగ్రికల్చర్‌లను చేపట్టాం. డ్రోన్ సాంకేతికతతో మెడిసిన్ ఫ్ర మ్ ది స్కై ప్రాజెక్టును చేపట్టామని" మంత్రి కేటీఆర్ తెలిపారు.

డిజిటల్ అక్షరాస్యత కోసం కావాల్సిన సదుపాయాలను కల్పిస్తున్నామని మంత్రి కేటీఆర్ తెలిపారు. దీనికోసం టి-ఫైబర్ ద్వారా 30 వేల ప్రభుత్వ కార్యాలయాలకు, 80 లక్షల గృహాలకు ఇంటర్నెట్ కనెక్టివిటీ కల్పించనున్నట్లు వెల్లడించారు. రాష్ట్రంలో ప్రస్తుతమున్న ఎలక్ట్రానిక్ తయారీ క్లస్టర్లకు అదనంగా మరో రెండు మ్యానుఫ్యాక్చరింగ్ క్లస్టర్లు తెలంగాణకు కేటాయించాలని కేంద్రాన్ని కోరారు. స్పేస్ రీసెర్చ్ రంగంలో హైదరాబాద్ శరవేగంగా అభివృద్ధి చెందు తోందని కేసీఆర్ అన్నారు. సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఇన్ స్పేస్ సెంటర్‌ను హైదరాబాద్‌లో ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు.

**అంతరిక్ష పరిశోధన రంగంలో తెలంగాణకు తోడ్పాటునిస్తాం: జితేంద్రసింగ్**

దేశ అంతరిక్ష రంగంలో ప్రైవేటుకు ద్వారాలు తెరిచామని.. ఇప్పటికే అంతరిక్ష రంగ స్టార్టప్‌లకు వేదికగా ఉన్న తెలంగాణకు ఈ రంగంలో అద్భుత అవకాశాలు ఉన్నాయని జితేంద్రసింగ్ అన్నారు. అంతరిక్ష రంగ సాంకేతికతలో ప్రపంచ ప్రమాణాలను అందుకునే శక్తి రాష్ట్రానికి ఉందన్నారు. ఈ మేరకు అంతరిక్ష పరిశోధనలో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటు విషయంలో రాష్ట్రానికి అండగా ఉంటామన్నారు. కోవిడ్ సమయంలో డిజిటల్ గవర్నెన్స్ తో ప్రజలను చేరుకోగలిగామని చెప్పారు. ప్రధాని మోదీ కృషి వల్లే దేశంలో డిజిటల్ జీవితం సాధ్యమవుతోందన్నారు. పౌరసేవల్లో రాష్ట్రాలు అమలు చేస్తున్న ఈ-గవర్నెన్స్ విధానాల్లోని సారూప్య అంశాలను జోడిస్తూ కొత్త నమూనాకు రూపకల్పన చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.

## 10 రోజుల పాటు వేంకటేశుడి వైకుంఠ ద్వార దర్శనం



వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకుని ఈ నెల 13 నుంచి 22 వరకు తిరుమల శ్రీవారి వైకుంఠ ద్వార దర్శనం కోసం తిరుమల తిరుపతి దేవస్థానం పటిష్ఠ ఏర్పాట్లు చేస్తోంది. సామాన్య భక్తులను దృష్టిలో ఉంచుకుని ఈసారి కూడా గతేడాది మాదిరిగానే 10 రోజుల పాటు వైకుంఠ ద్వార దర్శనం అందించాలని నిర్ణయించింది. సామాన్యులకు ఎక్కువ సంఖ్యలో దర్శనం కల్పించాలనే ఉద్దేశంతో జనవరి 13 నుంచి 22వ తేదీ వరకు వీఐపీల సిఫారసు లేఖలను టీటీడీ రద్దు చేసింది. చైర్మన్ కార్యాలయంలో కూడా ఈ పది రోజులూ సిఫారసు లేఖలను స్వీకరించరు. స్వయంగా వచ్చే ప్రముఖులకే వీఐపీ బ్రేక్ దర్శనం టికెట్లు మంజూరు చేస్తారు. జనవరి 11 నుంచి 14వ తేదీ వరకు తిరుమలలో వసతి గదుల అడ్వాన్స్ రిజర్వేషన్‌ను రద్దు చేసి, వాటిని కరెంట్ బుకింగ్‌లో భక్తులకు కేటాయించనుంది. సామాన్య భక్తులకు తిరుమలలో 6 ప్రాంతాల్లో ఉన్న రిజిస్ట్రేషన్ కౌంటర్ల ద్వారా గదులను కేటాయిస్తారు.



ముఖ్యమంత్రి శ్రీ వైయస్ జగన్ రెండోరోజు ఢిల్లీ పర్యటనలో కేంద్రమంత్రి శ్రీ నితిన్ గడ్కరీతో సమావేశమయ్యారు. రాష్ట్రంలో పలు జాతీయ రహదారులు మంజూరు చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు.
విశాఖ పోర్ట్ నుండి భోగాపురానికి 6 లైన్లతో జాతీయ రహదారి ఎంతో ప్రయోజనకరం అని, దాని నిర్మాణానికి చొరవ చూపాలని సీఎం శ్రీ వైయస్ జగన్ కేంద్రమంత్రిని కోరారు. విజయవాడ తూర్పు బైపాస్, NH-216కి సంబంధించి బాపట్లలో 4 లైన్ల రోడ్డు విస్తరణ కోసం సీఎం విజ్ఞప్తి చేశారు.



న్యూఢిల్లీలో ప్రధాని శ్రీ నరేంద్ర మోడీతో ఆయన నివాసంలో సీఎం శ్రీ వైయస్ జగన్ భేటీ అయ్యారు. గంటపాటు సాగిన భేటీలో రాష్ట్రానికి సంబంధించిన పలు కీలక అంశాలను, పెండింగ్ సమస్యలను ముఖ్యమంత్రి ప్రధానికి వివరించారు. పోలవరం సవరించిన అంచనా వ్యయం, రెవెన్యూ లోటు భర్తీ, తెలంగాణ నుండి రావాల్సిన విద్యుత్ బకాయిలు, కడప స్టీల్ ప్లాంట్ కు గనుల కేటాయింపు అంశాలపై చొరవ చూపాలని కోరుతూ సీఎం శ్రీ వైయస్ జగన్ ప్రధానికి వినతిపత్రం అందించారు.

## సంక్రాంతి కోళ్ళ పందాలకు ఏర్పాట్లు

సంక్రాంతి పండుగ సందర్భంగా కోడి పందాలకు గోదావరి జిల్లాలు రెడీ అవుతున్నాయి. భీమవరం, మెట్ట ప్రాంతాల్లో పండుగ మూడు రోజులు పందెం బరులు తిరునాళ్లను తలపిస్తాయి. భారీ ఎత్తున పందేలు నిర్వహిస్తారు. కోడి పందేలను వీక్షించేందుకు ఇతర రాష్ట్రాల నుంచే కాదు, దేశ విదేశాల నుంచి ఎన్నారైలు గోదావరి జిల్లాలకు తరలివస్తారు. పందేల్లో డబ్బు సంపాదించాలని కొందరు, తమ సత్తా చాటాలని మరికొందరు పుంజులను బరుల్లోకి దింపుతారు. ఈ ఏడాది కూడా పందేలు భారీ ఎత్తున నిర్వహించేందుకు భీమవరం, పాలకొల్లు, నరసాపురం, గణపవరం, వీరవాసరం, ఐ.భీమవరం, ద్వారకాతిరుమల, తణుకు, తాడేపల్లిగూడెం, నిడదవోలు, కొవ్వూరు, ఉంగుటూరు, భీమడోలు తదితర ప్రాంతాల్లోని పందెంరాయుళ్లు సిద్ధమవుతున్నారు. మరోవైపు పండుగ దగ్గర పడుతున్న కొద్దీ సమరోత్సాహంతో పందెంకోళ్ళు కదం తొక్కు తున్నాయి. ప్రత్యేక శిక్షణ శిబిరాల్లో నిరంతర సాధనతో రాటుదేలుతూ ఈ సంక్రాంతికి ఎలాగైనా పందెం కొట్టాలన్న కసితో పందెం రాయుళ్లు కూడా పందెం నీదా.. నాదా అంటూ ఎంత ఖర్చుకైనా వెనకాడడం లేదు. పందెంకోళ్ల వైభోగం చూసి ఒకపక్క జనం నోరెళ్లబెడుతుంటే.. మరోవైపు వాటి యజమానులు మాత్రం మురిసిపోతున్నారు. పందేల్లో పైచేయి కోసం తహతహలాడిపోతున్నారు. పుంజును పోటీలకు సిద్ధం చేసేందుకు దాదాపు ఏడాది ముందు నుంచే కసరత్తు ప్రారంభిస్తారు. ఉదయం 5 గంటల నుంచి రాత్రి 7 గంటల వరకు పందెం కోళ్ల శిక్షణ, పోషణకు యజమానులు సమయాన్ని వెచ్చిస్తున్నారు. కత్తిపోట్లు తట్టుకోవడానికి, ఒళ్లు గట్టిపడడానికి పసుపు, పిప్పళ్ళు, వట్టివేర్లు, ఉక్కిసాయిలం, జామాయిల్ సీస, కుంకుళ్లు తదితర 20 రకాల ఆకులతో మరగబెట్టిన నీటిని పోత పోస్తున్నారు. నీటిలో ఈదించడం, వాకింగ్ చేయించడం వంటివి చేస్తారు. పుంజు బరిలో దిగినప్పుడు ఆవేశ పడకుండా ఢీకొట్టేందుకు ఈత కొట్టిస్తామని యజమానులు చెబుతున్నారు.
ఇలా బలంగా తయారు చేసిన కోళ్ళను పందెంలో బరిలోకి దింపుతున్నారు. ఈసారి కోళ్ళ పందుగలను తిలకించేందుకు ఎంతో మంది గోదావరి జిల్లాలకు వస్తున్నట్లు తెలుస్తోంది.



నమస్తే NRI
World Digital News Portal For NRI Telugus

# ప్రత్యక్ష పరిచయాలు - ప్రత్యేక అనుభవాలు సాహితీ సదస్సు విజయవంతం



తానా ప్రపంచ సాహిత్య వేదిక ఆధ్వర్యంలో అంతర్జాలంలో నిర్వహించిన "ప్రఖ్యాత సాహితీవేత్తలతో - ప్రత్యక్ష పరిచయాలు - ప్రత్యేక అనుభవాలు" అనే సాహిత్య కార్యక్రమం ఎంతో ఆసక్తిదాయకంగా సాగింది. సాహిత్య లోకంలో లబ్ధప్రతిష్టులైన సాహితీవేత్తలు - జ్ఞానపీఠ్ అవార్డు గ్రహీత, పద్మభూషణ్ కవిసమ్రాట్ డా. విశ్వనాథ సత్యనారాయణబీ నాటక, సినిమా పాటల, మాటల రచయిత, నిర్మాత, దర్శకుడు డా. ఆచార్య ఆత్రేయ కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కార గ్రహీత, జాతీయ ఉత్తమ గీత రచయిత, మహాకవి శ్రీశ్రీ సుప్రసిద్ధ సినీ గీత రచయిత, పద్మశ్రీ చేంబోలు "సిరివెన్నెల" సీతారామశాస్త్రి గార్లు సృష్టించిన సాహిత్యం కాకుండా వారి వారి జీవితాలలోని అనేక మలుపులను, స్ఫూర్తిదాయకమైన వారి జీవనయానాన్ని వారితో ప్రత్యక్ష పరిచయాలున్న వివిధ ప్రముఖులు ఈ కార్యక్రమంలో ఆవిష్కరించడం ఒక ప్రత్యేకత.

తానా అధ్యక్షుడు శ్రీ అంజయ్య చౌదరి లావు స్వాగతోపన్యాసంలో విశిష్ట అతిథులందరినీ ఆహ్వానించి సాహితీచరిత్రలో ఈ వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన తానా ప్రపంచ సాహిత్య వేదిక నిర్వాహకులు డా. ప్రసాద్ తోటకూరను, వేదిక సమన్వయ కర్త శ్రీ చిగురుమళ్ళ శ్రీనివాస్ ను ప్రత్యేకంగా అభినందించారు.

తానా ప్రపంచ సాహిత్య వేదిక నిర్వాహకులు డా. ప్రసాద్ తోటకూర మాట్లాడుతూ "ప్రముఖ సాహితీవేత్తల పేర్లు, వారు సృష్టించిన సాహిత్యం మాత్రమే మనకు తెలుస్తుంది గాని వారి వారి జీవితాలలో ఎదురైన అవరోధాలు, ఎదుర్కొన్న సవాళ్లు, వారి కుటుంబ బాధ్యతలు, వృత్తిపరమైన ఒత్తిళ్ళు, ఆర్థిక ఇబ్బందులు లాంటివాటిని ఎన్నింటినో నిబద్ధతతో తట్టుకుని, సాహిత్య లోకంలో తమకంటూ ఒక ప్రత్యేక స్థానం ఏర్పరుచుకున్న తీరు, వారు సృష్టించిన సాహిత్యం మానవాళికి ఎంతో స్ఫూర్తిదాయకం అన్నారు".

అచ్చతెలుగు అవధాని డా. పాలపర్తి శ్యామలానంద ప్రసాద్ యువకుడుగా ఉన్నప్పుడు కవిసమ్రాట్ డా. విశ్వనాథ సత్యనారాయణ గారిని తరచూ కలుస్తూ, చాలా దగ్గరగా ఆయనతో గడిపిన రోజులను, సాగించిన సంభాషణలను, చూసిన సన్నివేశాలను విశదీకరించారు.

కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కార గ్రహీత శ్రీ చొక్కాపు వెంకటరమణ తాను ఒక పత్రికకు సహాయ సంపాదకుడుగా పనిచేస్తున్న సమయంలో, ఒక ఇరవై రోజుల పాటు విశ్వనాథ వారిని రోజూ కలసి, విశ్వనాథవారి "కుక్కగొడుగులు" అనే చివరి నవల ఆయన చెప్తున్నప్పుడు రాసుకునే సందర్భాలలో జరిగిన అనేక హాస్య సంఘటనలను చాలా హృద్యంగా వివరించారు.

ప్రముఖ సినీ కథా రచయిత, పాటల రచయిత, దర్శకుడు శ్రీ జే.కె. భారవి మనసు కవి ఆచార్య ఆత్రేయ వద్ద పదకొండు సంవత్సరాల పాటు ఉండి అనునిత్యం ఆయనతో గడిపినప్పుడు జరిగిన అనేక సంఘటనలతో పాటు, ఆత్రేయ జీవితంలో ఎదురైన ఎన్నో ఆటుపోట్లను, ఆర్థిక సవాళ్ళను ఎదుర్కొని నిలిచిన తీరును చాలా ఆసక్తిదాయకంగా వివరించారు.

ప్రముఖ కథా రచయిత, సాహితీవేత్త డా. వంగూరి చిట్టెన్ రాజు మహాకవి శ్రీశ్రీ తన భార్య సరోజతో పాటు హూస్టన్ లో తమ ఇంట్లో కొన్ని వారాల పాటు బసచేసినప్పుడు రచించిన సిప్రాలి అనే కవితా సంపుటి విశేషాలను, ఆయనతో జరిపిన సమాజశ్రేయస్సు కాంక్షించే అనేక సంభాషణలను నెమరవేసుకున్నారు.

పద్మశ్రీ సిరివెన్నెల సీతారామశాస్త్రి ని బాల్య దశ నుంచి ఎరిగిన, ఆయన దుందుడుకు స్వభావాన్ని, స్థిర నిస్చయంలేని అనేక నిర్ణయాలను, భావోద్వేగాలను ఒక క్రమ పద్ధతిలో పెట్టి ఆయనలోని సృజన శక్తిని గమనించి అద్భుతంగా పాటలు రాయగలవు అని ప్రోత్సహించి, సినిపరిశ్రమకు పరిచయం చేసి ఆయన తుదిశ్వాస వరకు సిరివెన్నెల కుటుంబంలో ఒక సభ్యుడిగా మెలిగిన ప్రముఖ సామాజిక సేవకుడు, విశ్రాంత అధ్యాపకుడు సిరివెన్నెలకు స్ఫూర్తిప్రదాత అయిన శ్రీ యర్రంశెట్టి సత్యారావు మాస్టారు సిరివెన్నెల జీవితాన్ని ముఖ్యంగా సినిమా రంగ ప్రవేశం ముందు జీవితాన్ని అత్యద్భుతంగా ఆవిష్కరించారు.

శ్రీ కౌముది అంతర్జాతీయ మాసపత్రిక సంపాదకులు, ప్రముఖ కవి, వక్త, రేడియో కార్యక్రమాల వ్యాఖ్యాత శ్రీ కిరణ్ ప్రభ సిరివెన్నెల తో తనకున్న ఇరవై సంవత్సరాల పైగా ఆత్మీయ అనుబంధాన్ని, వందల గంటల సంభాషణలను, ఆయన ఆలోచనా సరళిని, రచనాశైలిని సిరివెన్నెల కాలిఫోర్నియాలో తమ ఇంటిలో దాదాపు రెండు నెలల పాటు బస చేసినప్పుడు

# ఎన్నారైలకు ఆప్యాయ హెల్త్‌కార్డులు



అమెరికాలో నివసిస్తున్న తెలుగు రాష్ట్రాల ఎన్నారై తల్లిదండ్రుల కోసం 'ఆప్యాయ హెల్త్ కార్డులు' ఇవ్వడానికి తెలంగాణ అమెరికన్ తెలుగు అసోసియేషన్ (టీటీఏ)తో ఒప్పందం కుదుర్చుకున్నట్లు సన్‌షైన్ ఆస్పత్రుల ఎండీ డాక్టర్ గురువారెడ్డి తెలిపారు. ఆస్పత్రిలోని ఆడిటోరియంలో అవగాహన పత్రాల (ఎంఓయూ)లను మార్చుకున్నారు. అనంతరం గురువారెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. విదేశాల్లో ఉంటున్న ప్రవాస తెలుగువారి తల్లిదండ్రులు ఇక్కడ ఒంటరిగా ఉండడంతో వారి ఆరోగ్య పరిస్థితి గురించి ప్రవాసులకు ఆందోళన ఉంటుందని, అలాంటి వారి కోసం బేసిక్, అడ్వాన్స్ కార్డులను తీసుకొచ్చామని, ఇందులో బేసిక్ కార్డును 100 డాలర్ల (సుమారు రూ.7500)తో తీసుకున్న వారికి తెలుగు రాష్ట్రాల్లో వైద్య సహాయం అవసరమైతే 24/7 365 రోజులు అందుబాటులో ఉండే తమ వైద్య బృందం వెంటనే స్పందిస్తుందని చెప్పారు. వారిని ఆస్పత్రుల్లో చేర్చడం, వైద్యం అందించడం, సూచనలు సలహాలు ఇవ్వడంతో పాటు అమెరికాలో ఉన్న వారికి వీరి ఆరోగ్య పరిస్థితి, ల్యాబ్ రిపోర్ట్ వివరాల గురించి సమగ్ర సమాచారం అందిస్తుందన్నారు. అలాగే అడ్వాన్స్ కార్డు తీసుకున్న వారికి 10 లక్షల ఇన్సూరెన్స్ లభిస్తుందన్నారు. ప్రస్తుతం పైలెట్ ప్రాజెక్ట్‌లో భాగంగా అమెరికాలో నివసించే ప్రవాసుల తల్లిదండ్రులకు ఈ కార్డులు అందజేస్తున్నామని, త్వరలోనే అన్ని దేశాల్లోని తెలుగువారికి ఇలాంటి అవకాశం కల్పిస్తామని వివరించారు. టీటీఏ అధ్యక్షుడు పటోళ్ళ మోహన్, ఆస్పత్రి డైరెక్టర్లు డాక్టర్ కౌశిక్, డాక్టర్ కావ్య, సీఈవో నాగరాజు, వైస్ ప్రెసిడెంట్ నాగకుమార్ పాల్గొన్నారు.

# న్యూజెర్సీలో వ్యాక్సినేషన్ డ్రైవ్

న్యూజెర్సీలో సాయిదత్తపీఠం వుడ్ లేన్ ఫార్మసీతో కలిసి ఉచిత కోవిడ్ వ్యాక్సిన్ డ్రైవ్ నిర్వహించింది. న్యూజెర్సీలోని వుడ్ లేన్ ఫార్మసీ (ఓల్డ్ బ్రిడ్జి) దగ్గర జరిగిన ఈ వ్యాక్సిన్ డ్రైవ్ లో పిల్లలకు, పెద్దలకు కోవిడ్ వ్యాక్సిన్ అందించారు. కోవిడ్ రెండు డోసులు పూర్తయిన వారికి బూస్టర్ డోస్ ఇచ్చారు. అమెరికాలో మన వాళ్ళు కోవిడ్ బారిన పడకుండా ఉండేందుకు సాయి దత్త పీఠం ఈ వ్యాక్సిన్ డ్రైవ్ చేపట్టింది. ఈ వ్యాక్సినేషన్‌లో పాల్గొన్న ఫార్మసిస్ట్ రవి, డాక్టర్ విజయ నిమ్మ, డాక్టర్ ప్రసాద్ సుధాన్షు, నర్సులు శిరు పటేల్, సలోని గజ్జర్‌లతో పాటు వాలంటీర్లు గీతావాణి గొడవర్తి, మృదుల భల్లా, అంజలిబుటాలా, రావు ఎలమంచిలి, వికాస్, అన్ను, పల్లవి వీరికి సహకరించిన పాటు ఇషిత్ గాంధీ, కిరణ్ తవ్వాలకు సాయిదత్త పీఠం నిర్వాహకులు రఘు శర్మ శంకరమంచి, బోర్డు సభ్యులు వెంకట్ మంత్రిప్రగడ, దాము గేదెల, మురళీ మేడిచెర్ల, సుభద్ర పాటిబండ్ల, వంశీ గరుడలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమానికి న్యూజెర్సీ పబ్లిక్యూటీలిటీ కమిటీ ఉపేంద్ర చివుకుల సహకారం అందించారు.



# తానా కళాశాల వేడుకలు... సంగీతం కోర్సులకు ఆదరణ



'తానా కళాశాల' అభినందన కార్య క్రమాన్ని తానా డిఎఫ్‌డబ్ల్యు కార్యవర్గం ఫ్రిస్కోలోని శుభం ఈవెంట్ సెంటర్ లో ఘనంగా నిర్వహించింది. ఈ కార్యక్రమాన్ని తానా డిఎఫ్‌డబ్ల్యు ప్రాంతీయ ప్రతినిధి సతీష్ కొమ్మన స్వాగతోపన్యాసం, సంగీత గురువు సమీరా శ్రీపాద ప్రార్థనా గీతంతో ప్రారంభించారు. అనంతరం తానాకళాశాల చైర్మన్ డా. రాజేష్ అడుసుమిల్లి, కొ-చైర్ మాలతీ నాగభైరవ సభికులకు కళాశాల కార్యక్రమాల గురించి వివరించారు. గత ఐదేళ్లుగా తానా సంస్థ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయంతో కలిసి సంయుక్తంగా నిర్వహిస్తున్న కూచిపూడి, భరతనాట్యం మరియు సంగీతం కోర్సులకి ఎనలేని స్పందన లభిస్తోందని, ఇప్పటికి దాదాపు 400 పైగా విద్యార్థులు ఈ కోర్సులో చేరి ఒక క్రమ పద్ధతిలో కళలను నేర్చుకుంటూ ప్రతి సంవత్సరం థియరీ మరియు ప్రాక్టికల్ పరీక్షలు తీసుకుని పద్మావతి విశ్వవిద్యాలయం సర్టిఫికేట్స్ పొందుతున్నారని తెలిపారు. వివిధ పూర్వ తానా అధ్యక్షులు అలాగే ప్రస్తుత అధ్యక్షులు అంజయ్య చౌదరి గారి సహకారంతోనే ఈ కళాశాల అభివృద్ధి సాధ్యపడిందని పేర్కొన్నారు. తానా పూర్వ అధ్యక్షులు డా. ప్రసాద్ తోటకూర మాట్లాడుతూ 'కళాశాల' కార్య రూపం దాల్చడానికి తానా సంస్థ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయంతో కలిసి చేసిన కృషిని గుర్తుచేసుకున్నారు. మహిళా విశ్వవిద్యాలయం సలహా సహకారాలతో ఈ శిక్షణా తరగతులని అమెరికా అంతటా విస్తృతం చేసే దిశగా కృషి చేస్తున్న కళాశాల చైర్స్ రాజేష్ అడుసుమిల్లి, మాలతీ నాగభైరవ లను అభినందించారు. తానా పూర్వాధ్యక్షులు డా. రాఘవేంద్ర ప్రసాద్ సూదనగుంట మాట్లాడుతూ భారతీయ కళలు తద్వారా భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను పెంపొందించే దిశగా తానా పని చేయాలనే తన ఆకాంక్ష ఈ విధంగా సాకారం అవుతున్నందుకు ఆనందం వ్యక్తం చేశారు.

కళాశాల నాల్గవ సంవత్సరం సీనియర్ విద్యార్థులకి పరీక్షలు నిర్వహించడానికి భారతదేశం నుండి విచ్చేసిన ప్రొఫెసర్ డా. హిమబిందు ఉప్పరి గారు తానా కళాశాలతో తన అనుభవాన్ని పంచుకున్నారు. ఇక్కడ అమెరికాలో నృత్యం సంగీతం నేర్చుకుంటున్న చిన్నారులు బడి, ఆటలు ఇతర వ్యాపకాల మధ్య కళలకు కూడా ఇస్తున్న ప్రాముఖ్యత, దాని కోసం వారు తమకున్న సమయాన్ని ఎలా చక్కగా సద్వినియోగం చేసుకుంటున్నారో చూస్తే చాలా ఆనందం కలుగుతోందన్నారు. అనంతరం వివిధ తానా కార్యక్రమాలకు అలాగే తానా కళాశాల అభ్యున్నతికి ఎంతో సహకారం అందిస్తున్న నృత్య మరియు సంగీత గురువులు పద్మ శొంఠి, డా. సుధా కలవగుంట, శ్రీలత సూరి, కల్యాణి ఆవుల, హేమ చావలి, సమీర శ్రీపాద గార్లను తానా కార్యవర్గం ఘనంగా సత్కరించింది. అలాగే భారతదేశం నుండి విచ్చేసిన ప్రొఫెసర్ డా. హిమబిందు గారికి జ్ఞాపిక బహూకరించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక తెలుగు సంస్థ టాంటెక్స్ అధ్యక్షురాలు లక్ష్మి పాలేటి మరియు తానా ప్రతినిధులు మురళి వెన్నం, శ్రీకాంత్ పోలవరపు, లోకేష్ నాయుడు, సాంబ దొడ్డ, నాగరాజు నలజుల, వెంకట్ ములుకుట్ల, లెనిన్ తుళ్లూరి, రాజా నల్లూరి, ప్రవీణ్ కొడాలి, రాజేష్ పోలవరపు, విజయ్ వల్లూరు, వెంకట్ తొట్టెంపూడి, చంద్ర రెడ్డి పోలీస్, దీప్తి సూర్యదేవర, మధుమతి వైశ్యరాజు, శ్రీదేవి ఘట్టమనేని, అరవింద జోస్యుల తదితరులు పాల్గొని ఈ కార్యక్రమం విజయవంతమవడంలో తోడ్పడ్డారు.

# మున్ మున్ వైద్య ఖర్చులకు నాట్స్ సాయం

అమెరికాలో అనేక మందికి హెల్ప్ లైన్ ద్వారా సాయం చేసిన ఉత్తర అమెరికా తెలుగు సంఘం నాట్స్ తాజాగా మున్ మున్ సాహ అనే మహిళకు అండగా నిలిచింది. డెలివరీ సమయంలో కాంప్లికేషన్స్ రావడంతో ఆమె ప్రాణపాయ స్థితిలోకి వెళ్లింది. అయితే ఆమె ఆరోగ్యాన్ని బాగు చేయించేందుకు కావాల్సిన వైద్య ఖర్చులు ఆ కుటుంబానికి భారంగా మారాయి. ఈ సమయంలో నాట్స్ మున్‌మున్ కుటుంబానికి అండగా నిలిచింది. ఆమె వైద్యానికి అయ్యే ఖర్చు కోసం నాట్స్ హెల్ప్ లైన్ ద్వారా విరాళాలు సేకరించింది. ఇలా సేకరించిన విరాళాలను నాట్స్ బాలల సంబరాల వేదిక మీద మున్‌మున్ కుటుంబ సభ్యులకు అందించింది. పునరావాస కేంద్రానికి చెల్లించాల్సినవి మినహాయించి మిగిలిన 93,069.48 డాలర్ల చెక్కును నాట్స్ సభ్యులు మున్‌మున్ కుటుంబానికి అందించింది. ఆమె త్వరగా కోరుకోవాలని నాట్స్ సభ్యులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నాట్స్ అధ్యక్షులు విజయ్ శేఖర్ అన్నే, నాట్స్ వైస్ ప్రెసిడెంట్ బాపు నూతి, నాట్స్ బోర్డు సభ్యులు ఆది గెల్లి, కిశోర్ వీరగంధం, ప్రేమ్ కలిదిండి, నాట్స్ సెక్రటరీ రంజిత్ చాగంటి, జాయింట్ సెక్రటరీ జ్యోతి వనం, జాతీయ సమన్వయకర్త అశోక్ గుత్తా, జోనల్ వైస్ ప్రెసిడెంట్స్ భాను లంక, కిరణ్ యార్లగడ్డ, నాట్స్ డల్లాస్ టీం సభ్యులు రాజేంద్ర యనమదల, ప్రసాద్ డి వి, నాగిరెడ్డి మండల, తిలక్ వనం, చక్రి కుందేటి, మాధవి ఇందుకూరి, శ్రీకృష్ణ సల్లాం, సుచింద్రబాబు, దీప్తి సూర్యదేవర, కిరణ్ జాలాది, రాజేంద్ర కాట్రగడ్డ, మరియు ఇతర నాట్స్ డల్లాస్ టీం సభ్యులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. నాట్స్ హెల్ప్ లైన్ టీమ్ ను చైర్మన్ శ్రీధర్ అప్పసాని ఈ సందర్భంగా ప్రత్యేకంగా అభినందించారు.



నమస్తే NRI
World Digital News Portal For NRI Telugus



# నాట్స్ బాలల సంబరాలకు మంచి స్పందన

అమెరికాలో ప్రతియేటా తెలుగు చిన్నారుల కోసం ఉత్తర అమెరికా తెలుగు సంఘం నాట్స్ నిర్వహించే బాలల సంబరాలు ఈ సారి కూడా ఘనంగా జరిగాయి. నాట్స్ 12వ వార్షిక సంబరాలను డల్లాస్ నాట్స్ విభాగం ప్రతిష్టాత్మకంగా తీసుకుని నిర్వహించింది. టెక్సాస్‌లోని ప్లానో గ్రాండ్ సెంటర్‌లో జరిగిన బాలల సంబరాల్లో దాదాపు 200 మందికి పైగా చిన్నారులు పాల్గొన్నారు. శాస్త్రీయ సంగీతం, నృత్యంతో పాటు సినీ, జానపద విభాగాల్లో ఆట, పాట లపై పోటీలుజరిగాయి. యునైటెడ్ స్టేట్స్ చెస్ ఫెడరేషన్ సహకారంతో నాట్స్ జాతీయ యూత్ చెస్ ఛాంపియన్ షిప్ కూడా నిర్వహించింది. 5 నుంచి 18 ఏళ్ల సంవత్సరాల వయసున్న విద్యార్థినీ, విద్యార్థులు తమలోని ప్రతిభను చూపేందుకు పోటీ పడ్డారు. నాట్స్ డల్లాస్ విభాగం నుంచి రాజేంద్ర యనమదల, సౌత్ సెంట్రల్ జోనల్ వైస్ ప్రెసిడెంట్ భాను లంక, చక్ కుందేటి, మాధవీ ఇందుకూరి, శ్రీకృష్ణ సల్లాం, ఆశ్విన్ కోట, రాజేంద్ర కాట్రగడ్డ, తిలక్, సుచింద్రబాబు, నాగిరెడ్డి మండల తదితరులు ఈ సంబరాల నిర్వహణలో కీలకంగా వ్యవహరించారు. సంజన కలిదిండి, రియా ఇందుకూరి, నవ్య వేగ్నేశ, అంజనా భూపతిరాజు లతో పాటు, యువ వాలంటీర్ల సాయంతో ఈ సంబరాలను దిగ్విజయంగా నిర్వహించారు. నాట్స్ అధ్యక్షులు విజయ్ శేఖర్ అన్నే, నాట్స్ వైస్ ప్రెసిడెంట్ బాపు నూతి, నాట్స్ కార్యదర్శి రంజిత్ చాగంటి, సంయుక్త కార్యదర్శి జ్యోతి వనం, జాతీయ సమన్వయకర్త అశోక్ గుత్తా, నార్త్ ఈస్ట్ జోన్ వైస్ ప్రెసిడెంట్ కిరణ్ యార్లగడ్డ ఈ కార్యక్రమానికి తమవంతు సహకారం అందించారు. నాట్స్ బోర్డు నుంచి ఆది గెల్లి, ప్రేమ్ కలిదిండి, కిశోర్ కంచెర్ల, కిశోర్ వీరగంధం గారు ఈ కార్యక్రమానికి మద్దతు ఇచ్చారు. డల్లాస్ స్థానిక చాప్టర్ సభ్యులు కిరణ్ జాలాది, ప్రసాద్, మహిళా వేదిక నుంచి దీప్తి సూర్యదేవర, హెల్ప్ లైన్ టీం కవితా దొడ్డ ఈ కార్యక్రమానికి ఎంతగానో సహకరించారు. బాలల సంబరాలకు నాట్స్ బోర్డు నుంచి మద్దతు అందించిన నాట్స్ బోర్డు ఛైర్మన్ శ్రీధర్ అప్పసానికి నాట్స్ డల్లాస్ టీం ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది.




మలేషియా తెలుగు అసోసియేషన్ (TAM) యూత్ వింగ్ ఆధ్వర్యంలో ఇటీవల వరదల్లో నష్టపోయిన షా ఆలం ప్రాంత వాసులకు ఆర్థిక సహాయం అందజేశారు.

# తానా వికలాంగుల క్రికెట్ పోటీలు



ఉత్తర అమెరికా తెలుగు సంఘం ఆధ్వర్యంలో వైజాగ్‌లో వికలాంగుల క్రికెట్ పోటీలను నిర్వహించారు. తానా క్రీడా కార్యదర్శి శశాంక్ యార్లగడ్డ ఆధ్వర్యంలో ఈ పోటీలు జరిగాయి. వికలాంగులలో మనోస్థైర్యాన్ని పెంపొందించేలా 'డిఫరెంట్లీ ఏబుల్డ్ వీల్ ఛైర్ కప్' పేరుతో ఈ క్రికెట్ పోటీలను నిర్వహించారు. ఈ రాష్ట్ర స్థాయి దివ్యాంగుల వీల్‌చైర్ క్రికెట్ టోర్నీలో ఆంధ్ర జట్టు విజయం సాధించింది. విశాఖ జిల్లా పరిషత్ క్రీడా మైదానంలో తానా కప్ (ఉత్తర అమెరికా తెలుగు సంఘం) పేరిట రెండు రోజుల పాటు నిర్వహించిన ఈ పోటీల్లో ఆఖరి రోజున తెలంగాణ జట్టుపై ఆంధ్ర జట్టు 132 పరుగుల తేడాతో గెలుపొందింది. 15 ఓవర్ల ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన ఆంధ్ర జట్టు నాలుగు వికెట్లు కోల్పోయి 231 పరుగులు చేసింది. అనంతరం బ్యాటింగ్ చేసిన తెలంగాణ జట్టు నాలుగు వికెట్లు కోల్పోయి 99 పరుగులు మాత్రమే చేసింది. ఆంధ్ర జట్టు ఆటగాడు దోని లక్ష్మణ్ 33 బంతుల్లో 70 పరుగులు చేసి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచాడు. విజేత జట్టుకు అతిథులు ట్రోఫీ అందజేశారు.

# తానా ఫౌండేషన్ బాలవికాస కేంద్రాల ట్రైనెర్లకి స్కాలర్ షిప్స్ పంపిణి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లో వెనుక బడిన జిల్లాగా శ్రీకాకుళం జిల్లాకు పేరు. జిల్లాలో రాజాం నియోజకవర్గ పరిధిలో 1వ తరగతి నుండి 6వ తరగతి వరకు చదువుతున్న పేద పిల్లలకు విలువలతో కూడిన విద్యను ఉచితంగా అందివ్వాలని బాలవికాస కేంద్రాలు ప్రారంభించాము. ఇప్పుడు వాటిలో 10వ తరగతి వరకు శిక్షణ ఇస్తున్నాం.

ఈ బాలవికాస కేంద్రాలను శిక్షణ పొందిన సేవా గుణం కలిగిన విద్యార్థులను ట్రైనర్లు గా మార్చి వారి ఆధ్వర్యంలో , పర్యవేక్షణ లో నడుపుతున్నాము. బాలవికాస కేంద్రాల 15 మంది ట్రైనెర్లకి 10000 రుపాయలు వారి చదువుకొరకు రాజా కసుకుర్తి సమకూర్చిన స్కాలర్ షిప్స్ అందించటం జరిగింది. తానా అధ్యక్షులు లావు అంజయ చౌదరి మరియు నగర ప్రముఖుల చేతులమీదగ స్కాలర్ షిప్స్ అందించినారు.



# 'ఆటా' బిజినెస్ సెమినార్ సక్సెస్...100 మందికిపైగా హాజరు

అమెరికా తెలుగు సంఘం (ఆటా) ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో నిర్వహించిన బిజినెస్ సెమినార్ విజయవంతమైంది. వ్యాపారాలకు సంబంధించిన ఆలోచనల్ని ప్రోత్సహించడం, యువ వ్యాపారవేత్తలకు మెంటారింగ్, వెంచర్ క్యాపిటలిస్టులకు ఒక వేదిక కల్పించడం, స్టార్టప్ కంపెనీలకు ప్రోత్సాహం అందించడమే లక్ష్యంగా ఈ బిజినెస్ సెమినార్‌ను ఆటా ఏర్పాటు చేసింది. ఈ కార్యక్రమంలో అమెరికా, భారత్‌లకు చెందిన సుమారు 100 మంది మెంటార్లు, వెంచర్ క్యాపిటలిస్టులు, వ్యాపారవేత్తలు, సాంకేతిక రంగ నిపుణులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఆటా వేడుకల బిజినెస్ కమిటీ ఛైర్మన్ కాశీ కొత్త మాట్లాడుతూ ఈ బిజినెస్ సెమినార్ ఎజెండా బహుముఖం. అమెరికాలో స్థిరపడిన తెలుగు వ్యాపారవేత్తలు, తెలంగాణలోని వ్యాపారవేత్తల మధ్య అనుసంధానం, అనుబంధాన్ని పెంచడం, భారత్‌లో మరీ ముఖ్యంగా తెలంగాణలో స్టార్టప్ కంపెనీలకు మెంటారింగ్ చేసి వాటిలో పెట్టుబడులు పెట్టడం, ఖమ్మం, వరంగల్, నల్గొండ, కరీంనగర్, నిజామాబాద్ లాంటి టైర్-2 నగరాలకు మరిన్ని కంపెనీలను ఆకర్షించడమే ప్రధాన లక్ష్యం" అని అన్నారు. తెలుగు వాణిజ్యవేత్తలు అమెరికాతో పాటు ప్రపంచమంతా మంచి గుర్తింపు పొందుతున్నారు. భారత్-అమెరికా భాగస్వామ్యాలను ప్రోత్సహించి తెలంగాణ రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లో పెట్టుబడులు పెట్టేందుకు వ్యాపారుల్ని ప్రోత్సహించేందుకు ఆటా బిజినెస్ సెమినార్ ఒక మంచి ప్రయత్నమన్నారు. 2014 నుంచి హైదరాబాద్‌లో ప్రతి రెండేళ్లకొకసారి ఆటా ఇలాంటి సెమినార్లు నిర్వహిస్తోంది. వీటి ద్వారా ఇప్పటివరకు భారతీయ స్టార్టప్‌లలో దాదాపు 20 మిలియన్ డాలర్లు (రూ. 150 కోట్లకు పైగా) పెట్టుబడులు వచ్చాయి. ఈ బిజినెస్ సెమినార్‌ల వల్ల పలు సంస్థలు టైర్-2 నగరాలకు తరలివెళ్లాయి. ఖమ్మం పట్టణంలో టి-హబ్ ప్రారంభించడం ఆటా బిజినెస్ కో-ఛైర్ లక్ష్మ్ చేపూరి సాధించిన ఓ అతిపెద్ద విజయం అని అమెరికా తెలుగు సంఘం కాన్ఫరెన్స్ సలహా కమిటీ ఛైర్మన్ జయంత్ చల్లా అన్నారు. మరోవైపు, మెంటారింగ్, పెట్టుబడిదారులు, వెంచర్ క్యాపిటలిస్టులు, వాణిజ్యవేత్తల మధ్య పెట్టుబడులకు సంబంధించిన మంచి చర్చలు జరగడంతో పాటు ఈ బిజినెస్ సెమినార్ అనేది ద్వితీయ శ్రేణి నగరాలకు వెళ్లాలనే కంపెనీలకు, ప్రభుత్వ అధికారులకు మధ్య నిరంతర చర్చలకు కూడా ఓ వేదికగా నిలిచింది.

ఈ కార్యక్రమంలో తెలంగాణ ఐటీ, పరిశ్రమల శాఖ ముఖ్య కార్యదర్శి జయేష్ రంజన్ మాట్లాడుతూ, తెలంగాణ అన్నిరంగాల్లో ప్రగతిపథంలో దూసుకెళ్తూ ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తోందని అన్నారు. పెట్టుబడులను ఆకర్షించేందుకు టీఎస్ఐపాస్ వంటి విధానాల అమలు సహా అంకుర సంస్థల ప్రోత్సాహానికి వీలుగా టీహబ్ లాంటి సంస్థనూ ఏర్పాటుచేసిన ఘనత తెలంగాణ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. వచ్చే ఆగస్టు నాటికి తెలంగాణలోని ప్రతి ఇంటికి ఆప్టిక్ ఫైబర్ కేబుల్ కనెక్షన్ అందుతుందన్నారు.

రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, తెలంగాణ ఐటీ పెట్టుబడుల విభాగం సీఈవో విజయ్ రంగినేని, తెలంగాణ అకాడమీ ఆఫ్ స్కిల్ అండ్ నాలెడ్జ్ సీఈవో శ్రీకాంత్ సిన్హాతో పాటు ఆటా అధ్యక్షుడు భువనేష్ బూజల, ఆటా ప్రెసిడెంట్ ఎలక్ట్, ఆటా వేడుకల ఛైర్ మధు బొమ్మినేని, సదస్సు సలహా కమిటీ ఛైర్మన్ జయంత్ చల్లా, కిరణ్ పాశం (సదస్సు సమన్వయకర్త), కాశీ కొత్త (ఆటా వేడుకలు బిజినెస్ ఛైర్), లక్ష్మ్ చేపూరి (ఆటా వేడుకలు బిజినెస్ కో ఛైర్) తదితరులు పాల్గొన్నారు.





# సంక్రాంతికి ఊరించిన భారీ చిత్రాలు... ఒమిక్రాన్‌తో వాయిదా

తెలుగు సినిమారంగంలో సంక్రాంతి సెంటిమెంట్‌పై బాగా నమ్మకం ఉన్న నిర్మాతలు తమ చిత్రాలను సంక్రాంతి పండుగ కానుకగా విడుదల చేయడం ఆనవాయితీగా ఉంది. గత 2 సంవత్సరాలుగా కోవిడ్ కారణంగా తమ భారీ చిత్రాలను సంక్రాంతికి రిలీజ్ చేయలేకపోయారు. కోవిడ్‌కు వ్యాక్సిన్ వచ్చిన తరువాత క్రమక్రమంగా పరిస్థితులు బాగుపడటంతో ఆగిపోయిన సినిమా షూటింగ్‌లు, వాయిదా పడ్డ చిత్రాలు రిలీజ్ అవుతూ వచ్చాయి. ఈ క్రమంలో పాన్ ఇండియా సినిమాలుగా పేరు పొందిన రాజమౌళి చిత్రం ఆర్ఆర్ఆర్, ప్రభాస్ నటించిన రాధేశ్యామ్ వంటి చిత్రాలు ఈ సంక్రాంతికి రిలీజ్ చేస్తున్నట్లు గత నెల్లోనే ఆయా చిత్ర నిర్మాతలు ప్రకటించారు. కాని అనుకోని విధంగా గత 2వారాలుగా ఒమిక్రాన్ రూపంలో కోవిడ్ కేసులు మళ్ళీ భారీగా పెరుగుతుండటంతో భారీ చిత్రాలను వాయిదా వేస్తున్నట్లు ఆయా చిత్ర నిర్మాతలు ప్రకటించారు.

**అజిత్ నటించిన వలిమై....**

ఆర్ఆర్ఆర్, రాధేశ్యామ్, భీమ్లానాయక్ వంటి సినిమాలు వాయిదా పడగా.. తాజాగా అజిత్ 'వలీమై' కూడా వాయిదా పడింది. ఈ విషయాన్ని తాజాగా ఆ చిత్రం మేకర్స్ ప్రకటించారు. అజిత్ హీరోగా హెచ్.వినోద్ దర్శకత్వంలో 'వలీమై' తెరకెక్కింది. సంక్రాంతికి జనవరి 13న విడుదల కావాల్సిన ఈ సినిమాను కరోనా నేపథ్యంలో వాయిదా వేస్తున్నట్లు చిత్ర బృందం వెల్లడించింది. వలిమై నిర్మాత బోనీ కపూర్ ట్వీట్ చేస్తూ.. రోజురోజు కరోనా, ఒమిక్రాన్ కేసులు పెరుగుతున్న నేపథ్యంలో సినిమా విడుదలను వాయిదా వేస్తున్నామని ప్రకటించారు. 'ప్రేక్షకులు, అభిమానులు మా సంతోషానికి కారణం. క్లిష్ట పరిస్థితుల్లో వారు చూపిన సహకారం, ఎల్లలు లేని ప్రేమాభిమానాలు వల్లే ఈ డ్రీమ్ ప్రాజెక్టును విజయవంతంగా పూర్తి చేశాం. వాళ్లంతా ఎంతో ఉత్సాహంగా, ఉల్లాహంగా థియేటర్స్‌లో సినిమా చూడాలని మేము కోరుకుంటున్నాం. మా ప్రేక్షకుల భద్రత కూడా ముఖ్యమే. ప్రపంచవ్యాప్తంగా కరోనా కేసులు పెరుగుతున్నాయి. దీంతో ప్రభుత్వాలు ఆంక్షలు విధిస్తున్నాయి. ఈ నేపథ్యంలో పరిస్థితులు చక్కబడే వరకూ మన చిత్రం 'వలీమై' విడుదలను వాయిదా వేస్తున్నాం. వ్యాక్సిన్ వేయించుకోండి. మాస్క్ ధరించండి. జాగ్రత్తగా ఉండండి. త్వరలోనే మళ్లీ థియేటర్స్‌లో కలుద్దాం' అంటూ ట్వీట్‌లో రాసుకొచ్చారు. కాగా భారీ బడ్జెట్‌తో యాక్షన్ థ్రిల్లర్‌గా తెరకెక్కించిన ఈ చిత్రంలో అజిత్ సరసన బాలీవుడ్ నటి హ్యూమాఖురేషి నటించింది. టాలీవుడ్ యంగ్ హీరో కార్తికేయ ఈ చిత్రంలో ప్రతినాయకుడిగా కనిపించనున్నాడు.

**రాధేశ్యామ్ వాయిదా**

సంక్రాంతి బరిలో నిలిచిన ప్యాన్ ఇండియన్ మూవీ 'రాధేశ్యామ్'. ఈ సినిమాలో ప్రభాస్, పూజా హెగ్డే హీరో హీరోయిన్లుగా నటించారు. 1970 యూరప్ బ్యాక్ డ్రాప్‌లో సాగే ఈ పీరియాడికల్ లవ్‌స్టోరీ చిత్రానికి కె. రాధాకృష్ణ కుమార్ దర్శకుడు. ఈ చిత్రంలో జ్యోతిష్కుడిగా ప్రభాస్, డాక్టర్ ప్రేరణగా పూజా, పరమహంస పాత్రలో కృష్ణంరాజు కనిపిస్తారు. వంశీ, ప్రమోద్, ప్రసీద నిర్మించిన ఈ చిత్రం జనవరి 14న విడుదల కానున్నట్లు ప్రకటించినప్పటికీ చివరకు కోవిడ్ కారణంగా వాయిదా పడింది.

**సూపర్‌మచ్చి, డిజెటిల్లు**

చిరంజీవి చిన్న అల్లుడు కల్యాణ్ దేవ్ హీరోగా నటించిన 'సూపర్ మచ్చీ', సిద్దు జొన్నలగడ్డ హీరోగా చేసిన 'డిజె టిల్లు' చిత్రాలు కూడా రిలీజ్‌కు రెడీ అయ్యాయి. పులి వాసు దర్శకత్వంలో 'సూపర్ మచ్చీ' చిత్రాన్ని రిజ్వాన్ నిర్మించగా, కన్నడ బ్యూటీ రచితా రామ్ హీరోయిన్‌గా నటించారు. ఇటు సిద్ధు జొన్నలగడ్డ, నేహా శెట్టి జంటగా విమల్ కృష్ణ తెరకెక్కించిన చిత్రం 'డిజె టిల్లు'. పీడీవీ ప్రసాద్ సమర్పణలో సూర్యదేవర నాగవంశీ నిర్మించిన చిత్రం ఇది. ఇక పండగ రోజున అంటే జనవరి 15న తొలిసారి 'హీరో'గా వస్తున్నాడు మహేశ్‌బాబు మేనల్లుడు గల్లా అశోక్. శ్రీరామ్ ఆదిత్య దర్శకత్వంలో ఈ చిత్రాన్ని గల్లా పద్మావతి నిర్మించారు. నిధీ అగర్వాల్ హీరోయిన్‌గా నటించిన ఈ చిత్రంలో జగపతిబాబు, అర్చన కీలక పాత్రల్లో నటించారు.

**ఆర్ఆర్ఆర్ వాయిదాతో చిన్న చిత్రాలు రిలీజ్**

ఎన్టీఆర్, రామ్‌చరణ్ హీరోలుగా రాజమౌళి దర్శకత్వంలో రూపొందిన భారీ బడ్జెట్ ప్యాన్ ఇండియన్ మూవీ 'రౌద్రం.. రణం.. రుధిరం' (ఆర్ఆర్ఆర్) ఈ నెల 7న విడుదల కావాల్సింది. అయితే దేశ వ్యాప్తంగా ఉన్న థియేటర్స్‌లో సీటింగ్ సామర్థ్యం, కొన్ని రాష్ట్రాల్లో సినిమాల ప్రదర్శన

నిలిపివేత వంటి కారణాల చేత జనవరి 7న సినిమాను రిలీజ్ చేయలేకపోతున్నామని చిత్రబృందం వెల్లడించింది. ఇలా 'ఆర్ఆర్ఆర్' వాయిదా పడిన వల్ల సంక్రాంతికి రిలీజయ్యేందుకు సినిమాలు క్యూ కట్టాయి.

గతంలో ఆర్ఆర్ఆర్ పోటీగా బరిలో ఉండటంతో భారీ హీరోలు నటించిన చిత్రాలు కూడా తమ రిలీజ్ తేదీలను వాయిదా వేసుకున్నాయి. జనవరి 7న 'ఆర్ఆర్ఆర్' రిలీజ్ కన్ఫార్మ్ కాకముందు సంక్రాంతికి వస్తామంటూ ముందు ప్రకటించిన చిత్రాల్లో మహేశ్‌బాబు 'సర్కారువారి పాట', పవన్ కల్యాణ్ 'భీమానాయక్', వెంకటేశ్-వరుణ్‌తేజ్‌ల 'ఎఫ్ 3' చిత్రాలు ఉన్నాయి. కానీ 'ఆర్ఆర్ఆర్' చిత్రబృందం జనవరి 7న వస్తామని చెప్పిన తర్వాత 'సర్కారువారి పాట' చిత్రం ఏప్రిల్ 1కి, 'భీమ్లా నాయక్' ఫిబ్రవరి 25కి, వెంకటేశ్-వరుణ్‌తేజ్‌ల 'ఎఫ్ 3' ఏప్రిల్ 29కి వాయిదా పడ్డ విషయం తెలిసిందే.

**అతిథి దేవో భవ**

సంక్రాంతి పండగకి వారం ముందే రిలీజైన చిత్రం 'అతిథి దేవో భవ'. ఆది సాయికుమార్ హీరోగా నటించిన ఈ చిత్రాన్ని పొలిమేర నాగేశ్వర్ దర్శకత్వంలో రాజాబాబు మిర్యాల, అశోక్ రెడ్డి మిర్యాల నిర్మించారు. ఈ చిత్రంలో సువేక్ష హీరోయిన్. ఇప్పటివరకు సంక్రాంతి రేసులో నిలిచిన చిత్రాల్లో విడుదల తేదీలను ఖరారు చేసుకున్న చిత్రాల గురించి చెప్పుకున్నాం.









**బంగార్రాజు...**

ఇక పండగ రేసులో వస్తున్నామంటూ 'బంగార్రాజు' ప్రకటించాడు.నాగార్జున, నాగచైతన్య, రమ్యకృష్ణ, కృతీ శెట్టి హీరో హీరోయిన్లుగా కల్యాణ్ కృష్ణ దర్శకత్వంలో రూపొందిన సినిమా 'బంగార్రాజు: సోగ్గాడు మళ్లీ వచ్చాడు'. ఈ చిత్రాన్ని నాగార్జున నిర్మించారు.

**'7 డేస్ 6 నైట్స్', 'రౌడీ బాయ్స్'**

అలాగే '7 డేస్ 6 నైట్స్', 'రౌడీ బాయ్స్' చిత్రబృందాలు సంక్రాంతి రిలీజ్‌లను కన్ఫార్మ్ చేశాయి కానీ విడుదల తేదీ విషయంలో మాత్రం స్పష్టత ఇవ్వలేదు. ప్రముఖ నిర్మాత ఎమ్మెస్ రాజు దర్శకత్వంలో ఆయన తనయుడు సుమంత్ అశ్విన్ హీరోగా నటించి, నిర్మించిన చిత్రం '7 డేస్ 6 నైట్స్'. బ్యాచ్‌లర్ ట్రిప్ కోసం గోవా వెళ్లిన ఇద్దరు యువకులు, మరో ఇద్దరు యువతుల నేపథ్యంలో ఈ చిత్రం సాగుతుంది. ఇక ప్రముఖ నిర్మాత 'దిల్' రాజు సోదరుడు, నిర్మాత శిరీష్ తనయుడు ఆశిష్ రెడ్డి హీరోగా పరిచయం అవుతున్న చిత్రం 'రౌడీ బాయ్స్'. 'హుషారు' వంటి హిట్ మూవీ తీసిన హర్ష కొనుగంటి దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో అనుపమా పరమేశ్వరన్ హీరోయిన్. 'దిల్' రాజు, శిరీష్‌లు ఈ చిత్రాన్ని నిర్మించారు.






SAMOOHA
PROJECTS PVT LTD
SAMOOHA PHARMA VALLEY
PHARMA CITY, HYDERABAD
OFFER PRICE
₹3999/-
per Sq YD
Including Maintaince & Club House
SAMOOHA PROJECTS
amazon
OUR PROJECTS :
SAMOOHA GREEN PHARMA ONE
SAMOOHA PHARMA VALLEY
SAMOOHA GOLDEN GATE
SAMOOHA PHARMA VILLAGE
SAMOOHA VAARI SONTHILLU
SAMOOHA PHARMA AVENUE
+91 9652659730 / +91 7780698936
www.samoohaprojects.com

*Beautiful Investments for Peaceful Life.....*

# Surabhi gardens-2

Warm Welcome to
URBAN FARMING COMMUNITY

## Farms & Resorts @ Kolanupaka

LIVE WITH NATURE
FARMING IS THE FUTURE

Project by :
KAKSHAYANI
INFRA AND DEVELOPERS PVT. LTD.

3rd Floor, Telangana Co Operative Society Building, SBH Colony,
LB Nagar, Hyderabad. Landmark : LB Nagar Metro Station

**OFFICES : TARNAKA | KARMANGHAT | L.B. NAGAR**

**CELL : 98666 67353**

Surabhi Gardens 1 & 2

### Project Highlights

- 40' ft & 30'ft Roads
- Club House
- Swimmingpool
- Children Play Area
- Club House Membership
- Convention Hall
- Plantation Supervision
- 100% Eco Friendly Weather
- Goshala
- Cottages & Restaurant Facility
- Well Designed Parks
- Drip Irrigation System
- 24/7 Security with Fencing
- 100% Vaasthu

### Location Highlights

- 50 Acres Prestigious Mega Farming Land
- 2000 Year Old Historical Jain Mandir
- Famous Sri Someshwara Swamy Temple
- Archeology Museum
- 10 miles drive to Yadagirigutta Temple
- 1.5 kms to Siddipet, Karimnagar Highway
- 5 min. drive to Aler Rly. Station & Bus Stand
- 6 kms from (Warangal-Hyd) Highway
- Close to Engineering & Medical Colleges










Site Original Photo









Site Original Photos



RNI APTEL/ 2010 / 34498

# TRIPURA
CONSTRUCTIONS

*Happy*
## MAKAR SANKRANTI





**Green Alpha** as the name proclaims, has greenery everywhere around the 6 majestically constructed towers with 10 floors in each. This is the first-ever high rise gated community with green buildings – vertical forest apartments, one of its kind in Hyderabad. This greenery is bizarre. These are vertical gardens with a dense green forest – wrap like elegance, forming an exquisite canopy over the township of **GREEN ALPHA @ Tellapur.** Tall plants, thick shrubs, flowering creepers bring a slice of nature as a canopy over the towers and the flora is seen inside the apartments too.

TRIPURA
Landmark-III
Bowrampet, Hyderabad

Third in the string of the well built Landmark Series, **Tripura Landmark III,** is yet another fabulous venture of Tripura Constructions. These are magnificently built **3BHK duplex** independent luxurious villas built in a gated villa community **@Bowrampet. Tripura Landmark III** is well connected to Hi-Tech City and ORR.









www.tripuraconstructions.com | www.tripurarealestates.com

**+91 73040 25025 | +91 91004 47761**

Add: OPP to Film nagar temple, Above BOI bank, Plot No.2, Laxmi Ganpathi Nilayam, Road Number 76, Film Nagar, Hyderabad, Telangana 500096.

**Sales@tripuraconstructions.com**